## పాత్రికేయుల సమస్యల పై రేపే "ఛలో పార్లమెంట్"జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా -ఢిల్లీకి బయలుదేరిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు, జర్నలిస్టులు

**హైదరాబాద్, నేటి శుభోదయ, జూలై 25 :** కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై రేపే తెలంగాణ జర్నలిస్టులు "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఈనెల 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒకరోజు ధర్నా చేయడానికి ఏర్పాట్లు జరిగాయి.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్య క్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి జర్నలిస్టులు ఇప్పటికే ఢిల్లీకి బయలుదేరారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, సూర్యాపేట, మహబూబ్ నగర్ జిల్లాల నుంచి టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు శనివారం ఢిల్లీ బయలుదేరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకు వెళ్ళి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ,తాము తొలిసారిగా "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు.



**ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలు జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్దరణ**

దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళు కొనసాగించిన రైల్వే రాయితీ సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసింది. దీనిని పునరుద్ధరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు. ఇబ్బందులకు గురవుతున్నారు.జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

**జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి**

దేశ వ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో నేషనల్ మీడియా కమీషన్ ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.

**నేషనల్ పెన్షన్ స్కీం ప్రవేశ పెట్టాలి**

దేశవ్యాప్తంగా రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేక పోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదు. అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**జర్నలిస్టుల రక్షణ చట్టం చేయాలి**

దేశంలోని అనేక రాష్ట్రాలలో జర్నలిస్టుల పై దాడులు, హత్యలు, అక్రమ కేసుల బనాయింపు వంటి సంఘటనలు పెరిగిపోతున్నాయి. వీటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా కు చట్టబద్దత కల్పించాలి**

ఎలక్ట్రానికి,డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత లేకపోవడం వల్ల అనేక సమస్యలు, అనార్థాలు ఎదురవుతున్నాయి. వెంటనే ఈ మీడియాలకు చట్టబద్ధత కల్పించాలి.

**ఇళ్ళస్థలాల పై సుప్రీం కోర్టు తీర్పును పునః సమీక్షించాలి**

పాత్రికేయ సంఘాలకు, జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని జర్నలిస్టులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి తరలివెళుతున్నారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లతో పాటు అనేకమంది నాయకులు, సభ్యులు బయలుదేరి వెళ్ళారు.

## బోరుకు చేయూత ఇచ్చిన కొండపల్లి

### ఘనంగా కొండపల్లి శ్రీనివాస రావు పుట్టిన రోజు వేడుకలు



**ఖమ్మం, నేటి శుభోదయ :** కల్లూరు మండలం పరిధిలో ముగ్గు వెంకటాపురం గ్రామ పంచాయితీ లో పేరువంచ మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాస రావు (వాసు) పుట్టిన రోజు సందర్భం గా శనివారం ముగ్గు వెంకటాపురం లో గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన గల ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద అలాగే ఆర్ అండ్ బి రోడ్డు వద్ద గల రామాలయం లో బోర్లు వెయ్యడం జరిగింది.ఈ రెండు బోర్లు కలిపి సుమారుగా లక్ష ఇరవై వేల రూపాయిల వాసు సొంత ఖర్చుల తో హ్యాండ్ బోర్లు వేయించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముగ్గు వెంకటాపురం సర్పంచ్ బేబీ స్వరాజ్యలక్ష్మి ,సీనియర్ నాయకులు కొండపల్లి రాధాకృష్ణ,నానాజీ,నడికోప్పు నరసింహరావు,యంగల సురేష్,తాళ్ళూరి సుమన్, మెరుగు వీరబద్రరావు,మెరుగు నరసింహారావు,గుండపనేని నరేష్,పాశం ఉపెంద్ర, పాశం గోపి,గ్రామ పెద్దలు కొండపల్లి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మియాపూర్,మక్త డివిజన్ ల పరిధిలోనీ పలు కాలనీల సర్ కార్యక్రమం..

### - పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్ ..

**మియాపూర్, నేటి శుభోదయ, జూలై 25:** భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ మియాపూర్–మక్త డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి సర్ కార్యక్రమం అమలు తీరును ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.మియాపూర్–మక్త డివిజన్ పరిధిలోని ప్రగతి ఎన్క్లేవ్,ఆర్బిఆర్, జనప్రియ వెస్ట్ సిటీ, ప్రజయ షెల్టర్స్, బీకే ఎంక్లేవ్, మక్త, జేపీ నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించిన యలమంచి ఉదయ్ కిరణ్ బీఎల్ఓలు, బీఎల్ఏలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులతో కలిసి సర్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి వివరాలను తెలుసుకుని, ఓటరు నమోదు మరియు ధృవీకరణ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ప్రతి అర్హత కలిగిన పౌరుడు తమ ఓటరు నమోదు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు సక్రమంగా నమోదై ఉందో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా భాగస్వామి కావాలని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి అర్హత



కలిగిన ఓటరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకునేలా అవసరమైన మార్గనిర్దేశం, సహకారం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచూసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య హక్కును మరింత పటిష్టంగా కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో రావిపాటి వెంకటేశ్వరరావు , శంకర్ చారి, మహేశ్వర్, గోవర్ధన్, ఐన రెడ్డి,శ్రీకాంత్, సదానందం, గోపాల కృష్ణ, విజయలక్ష్మి , వేంకటేశ్వరరావు, రామకృష్ణ, శరత్, మధు, రాధాకృష్ణ, సతీష్, ప్రవీణ్, వంశీ, రత్నాచారి, రామ్, శశి తదితరులతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ములకలపల్లి కేజీబీవీ నర్సింగ్ ఉద్యోగాల్లో 'గోల్‌మాల్'?



**ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావు పేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాంల్లో (కె జి బి వి) నర్సింగ్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఉద్యోగాల ఎంపికలో పారదర్శకత లోపించిందని, మెరిట్ జాబితాను పక్కనబెట్టి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని స్థానికంగా తీవ్ర స్థాయిలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మెరిట్ నంబర్ 3 ని దాటి 7వ వ్యక్తికి ఎలా వచ్చింది?కేజీబీవీ నర్సింగ్ పోస్టుల నియామకంలో మెరిట్ లిస్ట్‌లో మొదటి స్థానంలో ఉన్న అభ్యర్థి తనకు ఈ ఉద్యోగం వద్దని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం, మొదటి స్థానంలో ఉన్నవారు నిరాకరిస్తే తర్వాతి వరుసలో ఉన్న మెరిట్ అభ్యర్థులకు అవకాశం కల్పించాలి. అయితే, ఇక్కడ మెరిట్ జాబితాలో 3వ స్థానంలో ఉన్న అర్హులైన అభ్యర్థిని కాదని, ఏకంగా 7వ స్థానంలో ఉన్న వ్యక్తికి ఉద్యోగం కట్టబెట్టడం పలు అనుమానాలకు తావిస్తోంది. అర్హత, మెరిట్ ఉన్న అభ్యర్థులను తొక్కిపెట్టి, వెనుక ఉన్నవారిని ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారనే ప్రశ్నకు అధికారుల వద్ద సరైన సమాధానం కరువైంది.అధికారుల సమర్థన – ప్రశ్నార్థకమైన సమాధానాలు!ఈ వ్యవహారంలో జరుగుతున్న ప్రచారంపై 'డి అర్ బి న్యూస్ ప్రతినిధి, కేజీబీవీ ఎస్ ఓ (స్పెషల్ ఆఫీసర్) ని వివరణ కోరగా, "అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ అంతా నిబంధనల ప్రకారమే, పూర్తి మెరిట్ ప్రాతిపదికనే జరిగింది" అని తెలిపారు.అయితే అధికారుల మాటలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలకు ఏమాత్రం పొంతన కుదరడం లేదు.మొదటి అభ్యర్థికి మళ్లీ ఫోన్ కలు.. అసలు గుట్టు ఏమిటి?ఉద్యోగం వద్దని ముందే తేల్చిచెప్పిన మొదటి స్థానంలోని అభ్యర్థికి, అధికారులు మళ్లీ ఫోన్ చేసి "సోమవారం డెమో ఇవ్వడానికి రావాలని" చెప్పడం వెనుక ఉన్న అసలు మతలబు ఏమిటనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.ఒకసారి వద్దని చెప్పిన అభ్యర్థికి మళ్లీ ప్రత్యేకంగా సమాచారం అందించాల్సిన అవసరం ఏమొచ్చింది?ఎంపిక ప్రక్రియ ముగిసిందని చెబుతూనే, మళ్లీ డెమోల పేరుతో నాటకమాడుతున్నారా?7వ నంబర్ అభ్యర్థి ఎంపికను కప్పిపుచ్చుకోవడానికే ఈ కొత్త డ్రామాలు ఆడుతున్నారా?విచారణకు డిమాండ్, విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన నర్సింగ్ పోస్టుల భర్తీలో ఇలాంటి అక్రమాలు, అస్పష్టతలు చోటుచేసుకోవడం పట్ల ప్రజల్లో, నిరుద్యోగుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఈ నియామక ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపించి, అర్హులైన మెరిట్ అభ్యర్థులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎస్ ఎస్ వి గ్రీన్ స్టోన్ ఫార్మ్ ల్యాండ్ పేరుతో మోసాలు



**నేటి శుభోదయ ప్రతినిధి, జులై 25 సంగారెడ్డి, జూలై 25 :** సంగారెడ్డి జిల్లా కంగ్టీ తడకల్ మండలంలో ఎస్ ఎస్ వి గ్రీన్ స్టోన్ ఫార్మ్ ల్యాండ్ పేరుతో మోసాలు. నమ్మితే నట్టేట ముంచుతున్న ఫామ్ లాండ్స్ నారాయణఖేడ్ లోని విచ్చలవిడిగా ఫార్మ్ ల్యాండ్ మోసాలు హైదరాబాద్ నుంచి ప్రజలను తీసుకువచ్చి మోసాలకు గురి చేస్తున్న వైనం. తక్కువ ధరలకు భూములు అంటూ గుంటల చొప్పున అమ్ముతూ మోసాలు చేస్తున్నారు. అమాయక ప్రజలకు బోల్తా కొట్టిస్తున్నారు. ఎస్ ఎస్ వి గ్రీన్ స్టోన్ ఇన్ఫ్ర అమాన్య ఫార్మ్స్ మోసాలు అంతా ఇంతా కాదు అమాయక ప్రజలను హైదరాబాద్ పటాన్ చెరువు నుంచి తీసుకువచ్చి కంగ్టి మండలంలో ఉన్నటువంటి ఫార్మ్ ల్యాండ్ భూములను చూపిస్తామని వచ్చి చూపించాక మీరు బుక్ చేసుకోవాలి అని చెప్పగా నేను మళ్ళీ బుక్ చేసుకుంటామని వాళ్ళు చెప్పారు. మీరు బుక్ చేసుకుంటే చేసుకోండి మేము మళ్లీ బుక్ చేసుకుంటామని చెప్పారు. చెప్పడమే శాపంగా మారింది. ఎస్ ఎస్ వి ఫార్మ్లమ్ యాజమాన్యం అక్కడ ల్యాండ్ వద్ద దంపతులను వదిలిపెట్టి వెళ్లిపోయారు.అక్కడ ఎవరూ లేరు ఆ ప్రాంతంలో వీరికి ఎవరూ తెలియదు లబోదిబోమంటూ ఆటోను పట్టుకొని పిట్లం వెళ్లి పిట్లం నుండి హైదరాబాద్ వెళ్ళిపోయారు.ఎస్ ఎస్ వి ఫార్మ్లన్ అరాచకాలు అంతా ఇంతా కాదు కొత్త కొత్త ప్లాన్లతో కొత్త మోసాలు చేస్తూ అమాయక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇలాంటి వెంచర్లపై చర్యలు తీసుకోవాలని బాధితులు వాపోతున్నారు. కంగ్టి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని అంతేకాకుండా



నాగలిగిద్ద కంగ్టి మండలలో ఎస్ ఎస్ వివి ఫార్మ్ లాండ్స్ ఉన్నాయి. మేమే కార్లలో తీసుకెళ్తాం మధ్యాహ్నం భోజనం పెడతాం నచ్చితే ప్లాట్లు తీసుకోవచ్చు అని చెప్పి నారాయణఖేడ్ కు తీసుకువచ్చి వదిలిపెట్టడం ఇదేంటంటూ ప్రజలు వాపోతున్నారు. బుక్ చేసుకుంటే మంచిది లేదంటే వదిలిపెట్టి వెళ్లిపోవడమే ఈ అమాయకులను ఎందుకు తీసుకొస్తున్నారు. వీరికి ఈ ప్రాంతం రేట్లు ఎలా ఉన్నాయి అన్నది తెలియదు. వాళ్లకు ఇదే ఆసరాగా చేసుకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గుంటల భూములంటూ కొత్త బోర్లు కొత్త జెండాలతో చూపించి మోసాలు చేస్తున్నారు. అధికారులు వీరిపై చర్యలు తీసుకోవాలి. మీరు డబ్బులకు కక్కుర్తి పడి రిజర్వేషన్లు చేస్తున్నారు. కానీ అమాయక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయక ప్రజలు మోసపోకుండా చూడవలసిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని పలువురు కోరుతున్నారు

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620